ప్రజాశక్తి

శుక్రవారం 25 జులై 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఇద్దరి మధ్య తగ్గని రాజకీయ వైరం

- దామచర్ల-బాలినేని నడుమ ప్రచ్ఛన్నయుద్ధం
- ఒంగోలులోనే పోటీ చేస్తానంటోన్న బాలినేని
- తాజాగా అగ్గిరాజేసిన వీరమల్లు ఫ్లెక్సీల రగడ

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

జిల్లాకేంద్రంలో ఇద్దరూ రాజకీయంగా ఉద్దండులే. ఒంగోలులో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇద్దరి మధ్య ఆధిపత్యం కోసం పోరు నడిచింది. ఇద్దరూ గెలుపు ఓటములు చవి చూశారు. వీరెవరో కాదు. ఒకరు ప్రస్తుత ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్.. మరొకరు మాజీ మంత్రి బాలినేని. గత ఎన్నికల్లో ఓడిపోయాక అనూహ్య పరిణామాల నేపథ్యంలో బాలినేని కూటమిలో బాగస్వామిగా ఉన్న జనసేనలో చేరారు. ఇపుడు ఇద్దరూ కూటమిలో ఉన్నట్లే. అయినా వీరిద్దరి మధ్య రాజకీయ వైరం తగ్గలేదు. అంతర్గత పోరు, ప్రచ్ఛన్న యుద్ధం నడుస్తోంది. ఇద్దరి మధ్య గతంలో జరిగిన పరిణామాలు ఎలా ఐక్యంగా ఉంచుతాయనేదీ ప్రశ్నార్ధకంగానే ఉంది. సందర్భం వచ్చినపుడల్లా ఇద్దరి మధ్య వైరం ఏదో రూపంలో వెల్లడవుతోంది. వారి మధ్య రాజకీయపోరు ఏస్థాయిలో నడిచిందో గడిచిన పదిహేనేళ్లుగా చూస్తున్నాం. ఇద్దరూ ఒకరిపై ఒకరు పోటీ చేసుకునే క్రమం ఉపఎన్నికల నుంచి మొదలైంది. ఒంగోలులో జరిగిన ఎన్నికల్లో ఒకరిపై ఒకరు పోటీ చేసుకుంటూ చెరో రెండుసార్లు గెలుపు ఓటములను చూశారు. 2024 ఎన్నికల్లో ఇద్దరి మధ్య జిల్లాలో ఎక్కడా జరగనటువంటి యుద్ధమే నడిచింది. అంతకు ముందు ఐదేళ్ల ప్రతిపక్షంలో ఉన్న దామచర్ల కూడా అన్ని విధాలా పోరాడారు. ఇద్దరూ రాజకీయంగా ఉనికికోసం.. పట్టుకోసం.. ఆదిపత్యం కోసం గట్టిగానే తలపడ్డారు .రెండు పార్టీల కార్యకర్తలూ అదే స్థాయిలో నడిచారు. ఫ్యాక్షన్ ఒక్కటే లేక పోయిన ఘర్షణలు గొడవలు.. దాడులు వంటివి జరి గాయి. కేసులు నడి చాయి. ఇవన్నీ ఇద్దరి మధ్య రాజకీయంగా వైరాన్ని తీవ్ర స్థాంుుులో పెంచాయి. గత

3లో

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

పజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు సజావుగా చేపట్టి మలేరియా, డెంగీ లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మలేరియా, డెంగీ, మెదడువాపు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. మలేరియా కేసులు గుర్తించే ప్రక్రియను మెరుగుపరచాలన్నారు. రాపిడ్ టెస్టులలో పాజిటివ్ వస్తే కన్ఫర్మేషన్ టెస్టులు తప్పకుండా చేయాలన్నారు. అన్ని ల్యాబ్‌లలో రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గుంతల్లో నీరు నిల్వలేకుండా చూడాలన్నారు. నీటిగుంటల్లో దోమల లార్వాలు వద్ధి చెందకుండా గంబూషియా, గుప్పి చేపలను వదాలన్నారు. ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరచాలన్నారు. కళాశాలలు, పాఠశాలలు, అంగన్‌వాడీ

3లో

ఎంపిడిఒపై అత్యాచారయత్నం కేసు

3లో

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

4లో

పేదరిక నిర్మూలనకు కృషి : కలెక్టర్

8లో

పోలీసు సేవలు ప్రజలకు చేరువ కావాలి

గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పోలీస్ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి పేర్కొన్నారు. నిబద్ధతతో బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. వార్షిక తనిఖీల్లో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. తొలుత ఐజికి ఎస్‌పి ఎఆర్. దామోదర్ పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది గార్డ్ ఆఫ్ హానర్ డ్రిల్ నిర్వహించారు., సిబ్బంది వద్ద నుంచి ఐజి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐజి జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. పోలీసు కార్యాలయంలోని వివిధ సెక్షన్లు, వివిధ రకాల విధులు నిర్వహించే కార్యాలయ అధికారులు, సిబ్బందిని వారి వారి విధులు గురించి అడిగి తెలుసుకున్నారు. వారు నిర్వహించే రికార్డులు, పోలీసు సిబ్బంది అర్జీలు, ఉన్నతాధికారులుతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలు, రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన స్టోర్ ఆర్టికల్స్ వివరాలను ఐజి క్షుణ్ణంగా పరిశీలించారు. ఫైల్స్ పెండింగ్ లేకుండా రికార్డులన్నీ అప్డేట్‌గా ఉంచుకోవాలని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం, విధి నిర్వహణకు అవసరమైన అంశాలపై సకాలంలో స్పందించేలా సిద్ధంగా ఉండాలని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ పోలీస్ శాఖలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇక పోలీసు సిబ్బంది నూతన సాంకేతికతపై అవగాహన కలిగి ఉండేలా నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి దామోదర్, అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె. నాగేశ్వరావు, ఒంగోలు డిఎస్‌పి శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి రమణ కుమార్, ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, జిల్లా పోలీసు కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ దేవప్రభాకర్, ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ, ఎస్సీ/ఎస్టీ సెల్ ఇన్‌స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సిఐలు విజయకష్ణ, నాగరాజు, ఎం. శ్రీనివాసరావు, శ్రీకాంత్ బాబు, సుధాకర్, జగదీష్, షమీముల్లా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐజికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్‌పి దామోదర్

మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఏడీఏ మహబూబ్ బాషా

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండల ప్రజాపరిషత్ సమావేశం హాలులో గిద్దలూరు సబ్ డివిజన్ వ్యవసాయశాఖ అధికారులు ప్రకృతి వ్యవసాయంపై 3 రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం గిద్దలూరు, రాచర్ల, బేస్తవారిపేట, కొమరోలు మండలాల గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ సహాయకులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఇన్‌ఛార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ మహబూబ్‌బాషా మాట్లాడుతూ శిక్షణలో పాల్గొన్న గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ సహాయకులు గ్రామాల్లో రైతుల వద్దకెళ్లి ప్రకృతి వ్యవసాయం గురించి వారికి అర్థమయ్యే రీతిలో చెప్పి రైతులందరినీ ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు టెక్నికల్ వ్యవసాయ అధికారి మెర్సీ, గిద్దలూరు, రాచర్ల, బేస్తవారిపేట, కొమరోలు మండలాల వ్యవసాయ అధికారులు వై భాస్కర్‌రెడ్డి, షేక్ అబ్దుల్ రఫీక్, కే రాజశ్రీ వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

27న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవోత్సవాలు ఈ నెల 27వ తేదీ ఆదివారం ఘనంగా జరగనున్నాయి. 1976-78 నుంచి 1980-82 వరకు కాలేజీలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఈ ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జ్ఞాపకాల సందడి, స్నేహబంధాల పునరుజ్జీవనానికి వేదికగా ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. కార్యక్రమానికి లెక్చరర్లతోపాటు వారి జీవిత భాగస్వాములు కూడా హాజరవుతారు. ఈ వేడుకలకు ఆనాటి విద్యార్థులకు మార్గదర్శకులైన ఆరుగురు లెక్చరర్లు తమ జీవిత భాగస్వాములతో కలిసి హాజరుకానున్నారు. ఈ నెల 27 ఆదివారం ఉదయం 8 గంటలకు స్టేట్ బ్యాంక్ నుంచి ప్రారంభమయ్యే ర్యాలీతో కార్యక్రమం మొదలవుతుంది. ఈ ర్యాలీలో పూర్వ విద్యార్థులంతా పాల్గొంటారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గవర్నమెంట్ హైస్కూల్ ఆడిటోరియంలో స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నారు. అందరూ పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం కోసం విశేషంగా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు యక్కలి భాగ్యరావు, సూరే వెంకటస్వామి మాట్లాడుతూ ఈ విశిష్టమైన సభలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఇది ఒకసారి జరిగే అరుదైన కలయిక, మన విద్యా జీవితాన్ని గుర్తు చేసుకునే అనిర్వచనీయ సందర్భం అని పేర్కొన్నారు. వివరాలకు 9440646641, 9346383300 సెల్ నెంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A: 775/2023
in
O.S: 424/2016

దద్దనాల చిన్న తిరుమలయ్య .. పిటిషనర్ / వాది
వర్సస్
జాడం లక్ష్మీదేవి వగైరాలు .. రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
2వ రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా
R2)జాడం శ్రీధర్ తండ్రి వెంకటరావు, రాజుపాలెం గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పైనెంబరు పిటిషన్‌లోని పిటిషనర్ పిటిషన్ పరిహార నిమిత్తము పిటిషన్ దాఖలు చేసి మీకు నోటీసులు అనేక పర్యాయములు పంపగా తిరస్కరించుచున్నందున పేపరు ప్రకటన ద్వారా దావా నోటీసులు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీకు నోటీసుల నిమిత్తం వాయిదా 31-07-2025వ తేదీన యుండి యున్నది. సదరు తేదీన ఉదయం 10:30ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించేదరని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 24-07-2025 ఇట్లు
శ్రీమతి కాల్వ సత్య సులోచన
పిటిషనర్ తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9490040889

CHANGE OF NAME

I, **SHAIK KHASIM, S/o. MEERA VALI (Old Name)**, resident of 3-10, Police Station Back Side, Kurichedu, Prakasam District-523304, Andhra Pradesh, India.
I have changed my name as **SHAIK KHASIM TO SYED KHASIM, S/o. MEERA VALI (New name)**
Here after my name is known as **SYED KHASIM** will be applicable for all purpose.

CHANGE OF NAME

I, ELURI CHANDANA D/o. ELURI CHANDARA SEKHAR (Old Name) Resident of H.No.3-70(2), M.Vemulapadu Village, Santhanuthalapadu Mandal, Praksam District, Andhra Pradesh.
I have changed my name as **MUPPARAJU CHANDANA W/o.MUPPARAJU RAMAKRISHNA (New Name)** Hence after my name is know as **MUPPARUJU CHANDANA W/o.MUPPARAJU RAMAKRISHNA(New Name)** will be applicable all purpose

సర్టిఫికెట్ కోల్పోయిన నోటీసు

నేను దూదేకుల రహమతుల్లా, నా తండ్రి పేరు దూదేకుల మస్తాన్ వలీ. జూలై 20న ఇంటర్మీడియట్ సర్టిఫికెట్‌కు జిరాక్స్ తీసుకోవడానికి గోబ్బూరు నుండి పెద్దారవీడు వెళ్తున్న సమయంలో, ప్రయాణంలో నా సర్టిఫికెట్ కోల్పోయాను. దయచేసి ఎవరికైనా దొరికితే, ఈ నంబర్‌కు సమాచారం ఇవ్వగలరు: **91 70935 32511.**
హాల్ టికెట్ నంబర్: 2105236042
మీ సహకారానికి ధన్యవాదాలు.

CHANGE OF NAME

I, **SHAIK MUNNI, W/o. SHAIK KHASIM (Old Name)**, resident of 3-10, Police Station Back Side, Kurichedu, Prakasam District-523304, Andhra Pradesh, India.
I have changed my name as **SHAIK MUNNI TO SYED MUNNI, W/o. SYED KHASIM (New name)**
Here after my name is known as **SYED MUNNI** will be applicable for all purpose.

నోటీసు

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,అద్దంకి

E.A. No: 116/2024
IN
E.A.No: 602/2019
IN
E.P No: 64/2010
IN
O.S.No: 199/1984

Between :
రావిపాటి సుబ్బారావు(డైడ్) మరియు కొందరు ...డిగ్రీ హోల్డర్స్ /పిటిషనర్స్
మరియు
పోతేపల్లి నాగభూషణం (డైడ్) మరియు మరి కొందరు .... రెస్పాండెంట్స్ / జెడిఆర్స్

5వ రెస్పాండెంట్ / జె.డి.ఆర్
పోతేపల్లి వెంకట రామ బ్రహ్మాచారి @ చిన రాము, తండ్రి నాగభూషణం, కుర్చేటివారిరైస్ మిల్ బజార్, అద్దంకి గ్రామం, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా, **(ప్రతివాది)**

13వ రెస్పాండెంట్ (జె.డి.ఆర్)
మందపల్లి భాస్కరరావు తండ్రి లేటు రంగారావు R/o న్యూ ఎస్.బి.ఐ కాలనీ, రామనగర్, అద్దంకి గ్రామం, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా.

14వ రెస్పాండెంట్ (జె.డి.ఆర్)
అడుసుమల్లి లలిత కుమారి భర్త శ్రీధర్ న్యూ ఎస్.బి.ఐ కాలనీ, రామనగర్, అద్దంకి గ్రామం, మండలం,బాపట్ల జిల్లా.

18వ రెస్పాండెంట్ (జె.డి.ఆర్)
మంగమూరి శేషగిరి తండ్రి లేటు సుబ్బారావు నాగులపాడు గ్రామం, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా,

19వ రెస్పాండెంట్ (జె.డి.ఆర్)
ఉన్నం అరుణ భర్త వెంకటరామయ్య, 1st line శ్రీనగర్ కాలనీ, అద్దంకి గ్రామం మరియు మండలం, బాపట్ల జిల్లా.

పైనంబరులో డిక్రీ హోల్డర్ మీవగైరాలపై పొందబడిన డిక్రీ అమలు నిమిత్తం E.Pవేసి యుడగా. డిక్రీ హోల్డర్ రావిపాటి సుబ్బారావు చనిపోయినందున పై E.Pలో వారి వారసులుగా చేర్చుటకు గాను L.Rపిటిషన్ దాఖలు చేసియున్నాము. పిటిషను నోటీసులు ఎన్ని సార్లు పంపిన అందనందున 31-07-2025 తేదీన నోటీసులు నిమిత్తం కోర్టు వారు వాయిదా వేసియున్నారు. మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పైకోర్టులో కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 నిమషములకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించవలసినది. ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి **కాకాని లక్ష్మీ నాగేశ్వరమ్మ**
తేది : 24-07-2025 **ఎం.ఏ, ఎల్.ఎల్.బి**
డిక్రీ హోల్డర్ తరఫు అడ్వకేట్,
అద్దంకి

ప్రకటన

అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ చిట్స్ ఒంగోలు వారు తెలియజేయుట ఏమనగా Application for Released FDR Commencement No. 7/2021 శిరిడి సాయి చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నందు తేది :11-01-2021న గ్రూపు SSP/10L/2 PS No:7/2021, 10 లక్షల చిట్ గ్రూప్ ప్రారంభించియున్నారు. ఈగ్రూపుకు సంబంధించి చందాదారులుగా చేరి ఉన్న చందా దారులు CHIT పాడుకొని డబ్బులు తీసుకోని వారు మరియు చందాదారులుగా ఉండి CHIT పాడకుండా ఉన్న సభ్యులు డబ్బులు రాని వారు మాకు ఈ రోజు నుండి స్వయంగా హాజరై 15 రోజుల వ్యవధిలో జిల్లా రిజిస్టర్ కార్యాలయం, రవి ప్రియ మాల్ పక్కన ఉన్న ఒంగోలు వారకు కోరుచున్నాము.

ఇట్లు
అసిస్టెంట్ రిజిస్టర్ ఆఫ్ చిట్స్,
ఒంగోలు.

నోటీసు

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 459/2020
in
O.S. 22/2008

1.Danduri Alluramma
2.Perivemula Alluraiah
3.Jalasutram Srinivasulu
4.Bhimanapati Atchutha Rami Reddy
.... Respondents/Defendants
5.Pasupula Venkateswarlu (Plaintiff/R5) Died his L.Rs.
6.Pasupula Varamma
7.Yeggoni Nagamalleswari.. Respondents

To :
R1/D1) Danduri Alluramma, W/o.Chennaiah, aged about 50 years, Hindu, R/o. Opposite to Municipal Park, Tarlupadu Road, Markapur Town and Mandal, Prakasam District.
R4/D4) Bhimanapati Atchutha Rami Reddy, S/o. Pandu Ranga Reddy, aged about 50 years, Hindu, Real Estate Business, R/o. D.No.1-203-E-129-11, Behind Power Office, 1st Ward, Markapur Town and Mandal, Prakasam District.

పై నెంబరు దావాలోని 5వ ప్రతివాది/ పిటీషనరు 30-07-2015వ తేదీన కోర్టువారు పాలించిన Exparte డిక్రీని రద్దు చేయమని కోరుతూ సి.పి.సి ఆర్డర్ 9 రూల్ 13 ప్రకారం పై కోర్టులో, పై నెంబరు I.A. 459/2020 పిటీషనును దాఖలు చేసినందున, ఇందు విషయమై మీకు పలుమార్లు నోటీసులు పంపగా, అవి మీకు ముట్టని కారణం చేత, ఈ దిన పత్రిక నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 30-07-2025వ తేదీన పై కోర్టులో ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలయజేసుకొనవలసినది. లేని ఎ

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 30-07-2025
Saraswathi Rama Raju,
Advocate for D5/Petitioner,
Markapur,
Cell No : 9985102425.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET
DISPUTE. No. 64 /2018

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Chilakaluripet Branch, Rep. By it's Assistant Division Manager, ...Disputant
And
Katuru Vasantha Kumari & Others ...Opponents

Notice to Opponents 1 TO 5
1.Katuru Vasantha Kumari, W/o Kotiswara Rao, Aged About 50 Years, R/o. D. No. 1-193, SC Colony, Kundhuru Village, Santhamaguluru Mandal, Prakasam Dist. (Opponent-1)
2.Katuru Koteswara rao S/o. China Peraiah, Aged About 53 Years, W/as Live Stock Asst in Veternary, Dispencery, Chenupalli Post Balli Kurava Mandal Prakasam Dist. R/o SC Colony, Kundhuru Village, Santhamaguluru Mandal, Prakasam Dist. (Opponent-2)
3.Katuru Kotaiah, s/o. China Peraiah, Aged About 46 years, W/as SGT MPUP School , Vinjanam Padu Post , Yaddanapudi Mandal ,Prakasam Dist. R/o D.NO.33-405/5,Adi Andra Colony Chilakaluripet , Guntur. (Opponent-3)
4.Atluri Gandhi, s/o. John, Aged About 50 Years, W/as School Asst, ZPH School, Kundhuru Post & Village, Santhamaguluru Mandal, Pakasam Dist. R/o Chaitnya Nagar Post Tthimma Samudram Village , Nagulapadu Mandal, Prakasam Dist. (Opponent-4)
5.Duddu Nageswara Rao, s/o. Yallamanda, Aged About 46 Years, W/as Telugu Pandit, MPUP School, DARISI Post, Martur Mandal, Prakasam Dist. R/o D.No. 2-161,Chimmiri Banda Post, Martur Mandal, Prakasam Dist (Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 02-08-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On 02-08-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 02-08-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

నోటీసు

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 458/2020
in
O.S. 22/2008

Gundu Parvathamma .. Petitioner/D5
Vs
1.Danduri Alluramma
2.Perivemula Alluraiah
3.Jalasutram Srinivasulu
4.Bhimanapati Atchutha Rami Reddy
.... Respondents/Defendants
5.Pasupula Venkateswarlu (Plaintiff/R5) Died his L.Rs.
6.Pasupula Varamma
7.Yeggoni Nagamalleswari...Respondents

To :
R1/D1) Danduri Alluramma, W/o.Chennaiah, aged about 50 years, Hindu, R/o. Opposite to Municipal Park, Tarlupadu Road, Markapur Town and Mandal, Prakasam District.
R4/D4) Bhimanapati Atchutha Rami Reddy, S/o. Pandu Ranga Reddy, aged about 50 years, Hindu, Real Estate Business, R/o. D.No.1-203-E-129-11, Behind Power Office, 1st Ward, Markapur Town and Mandal, Prakasam District.

పై నెంబరు దావాలోని 5వ ప్రతివాది/పిటీషనరు 30-07-2015వ తేదీన కోర్టు ఆవరు పాలించిన Exparte decree set a side పిటీషను I.A. 459/2020ను దాఖలు చేయుటలో జరిగిన 1650 రోజుల ఆలస్యమును మన్నించమని కోరుతూ Section 5 of Limitation Act ప్రకారం పై కోర్టులో, పైనెంబరు I.A. 458/2020 పిటీషనును దాఖలు చేసినందున, ఇందు విషయమై మీకు పలుమార్లు నోటీసులు పంపగా, అవి మీకు ముట్టని కారణంచేత ఈ దినపత్రిక నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 30-07-2025 వ తేదీన పై కోర్టులో ఉదయం 10:0 గంటలకు మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు పిటీషనును విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 30-07-2025
Saraswathi Rama Raju,
Advocate for D5/Petitioner,
Markapur,
Cell No : 9985102425.

గ్రామపంచాయితీ - తిమ్మసముద్రం
బహిరంగ వేలం ప్రకటన

ఆర్‌ఓసి నెం..08/2025 **తేదీ.23-07-2025**

ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, తిమ్మసముద్రం గ్రామ పంచాయితీ పరిధిలో గల చెరువులు మరియు కుంటల యందు చేపలను వేసి పెంచి పట్టుకొనుటకు గాను 2025-26 & 2026-27 సం.ము లకు బహిరంగ వేలం పాటలు తే.30-07-2025న ఉదయం 11.00 గంటలకు తిమ్మసముద్రం గ్రామ పంచాయతీ కార్యాలయము నందు జరుగును. పాటల యందు పాల్గొనువారు. ఈ దిగువ తెలిపిన విధముగా ధరావత్తు చెల్లించి పాటలలో పాల్గొనవచ్చును.

వ.నెం	చెరువు, కుంట పేరు	చెల్లించవలసిన ధరావత్తు	సర్వే నెం.	విస్తీర్ణము
1)	పాత ఊరచెరువు	రూ.25000/-	114/1	15.00
2)	అనగోమ్ము	రూ3000/-	114/1	0.70
3)	అక్కనకుంట	రూ.23000/-	40/2	7.36
4)	మాదిగకుంట	రూ6000/-	68	8.12
5)	మాలపల్లి కుంట	రూ2.500/-	119	0.80

టెండరు షరతులు మరియు ఇతర నియమ నిబంధనలను గ్రామ పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

సం// సం//
కంచర్ల సాల్మన్ రాజు **ఇంకొల్లు చంద్రశేఖరరావు,**
సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, తిమ్మసముద్రం గ్రామపంచాయతీ, తిమ్మసముద్రం.

ప్రజాశక్తి
3
శుక్రవారం 25 జూలై 2025

జాషువా రచనలు నేటి తరానికి ఆదర్శం

ప్రజాశక్తి-మద్దిపాడు

గుర్రం జాషువా రచనలు నేటి తరానికి ఆదర్శం అని మాజీ సర్పంచ్, జన విజ్ఞాన వేదిక కన్వీనర్ జజ్జర శరత్ బాబు అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని శ్రీ నటరాజ కళా కేంద్రంలో గురువారం జాషువా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాషువా రచనలు అట్టడుగున ఉన్న పేద, బలహీన వర్గాలలో కూడా మానవతా దృక్పథం పెంపొందించేందుకు బాగా ఉపయోగపడ్డాయి అన్నారు. మాజీ ఎంపీటీసీ సుమన్, సత్యనారాయణ, కే సుబ్బారావు, కే నరసింహారావు, బి వెంకటేశ్వరరావు, డి ఎలమంద జాషువా రచనల గురించి వివరించారు. ముందుగా జాషు వా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ

దర్శిలో నివాళులర్పిస్తున్న నాయకులు

మద్దిపాడులో గుర్రం జాషువాకు నివాళులర్పిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో ఎస్. నరసింహారావు, చింపిరయ్య, కలాం, షరీఫ్, టి.సుబ్బారావు, ఈమని సుబ్బారావు, సుందర్రావు, గంటా కోటేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దర్శి: రాష్ట్ర దళితసేన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా 54వ వర్ధంతి సభ కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి గొల్లపాటి సుధారాణి, ఆచార్యరంగ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త వరప్రసాద్, ఎంఇఓ రమాదేవి పాల్గొని మాట్లాడుతూ గుర్రం జాషువా రచనలు నేటి తరానికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకులు జీవి రత్నం, రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గం గర్నపూడి ప్రేమ్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ దర్శినియోజకవర్గం ఇన్‌చార్జి గంధం ఇర్మియ, కొర్రలు, తప్పిట డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు: మహాకవి గుర్రం జాషువాకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఖమ్మంపాటి జోసెఫ్ మాదిగ ఎన్ఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు బొంత యేసుదాసు మాదిగ, నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గూడూరు నాగేశ్వరావు మాదిగ హాజరయ్యారు. జాషువా రచనలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అనిల్ మాదిగ, పట్టణ అధ్యక్షులు ప్రసాద్ మాదిగ, కంభంపాటి బాబురావు మాదిగ, విద్యార్థి సంఘం నాయకులు లక్ష్మణ్ మాదిగ, కేసనపల్లి వంశీ మాదిగ, మురుగుల మరియ బాబు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

కురిచేడులో నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

ఇద్దరి మధ్య తగ్గని రాజకీయ వైరం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లో ఓడిపోయిన మాజీ మంత్రి బాలినేని కొంత కాలం ఒంగోలుకు దూరంగానే ఉన్నారు. కొన్ని రాజకీయ మార్పులు చేర్పుల్లో బాలినేని జనసేన తీర్థం పుచ్చుకున్నారు.అప్పుడప్పుడూ ఒంగోలు వస్తున్నారు. ఆయనకు ఆ పార్టీలో ఆశించినంత ప్రాధాన్యత లేదనే చర్చ కూడా సాగుతోంది. మళ్లీ సొంత గూటికి చేరుతారనే ప్రచారం కూడా ఆయన సన్నిహితులే చేస్తున్నారు. కూటమిలో ఉన్నా ఎమ్మెల్యే దామచర్ల, మాజీ మంత్రి బాలినేని మధ్య సఖ్యత ఎండ మావిగానే మారింది. మార్కాపురంలో ఇటీవల జరిగిన ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ సభలో ఇద్దరూ పాల్గొన్నారు. వీరిద్దరి మధ్య మాటాపలుకూ ఇప్పటికీ లేదు. ఉంటుందని కూడా ఎవరూ ఆశించడంలేదు. నగరంలో కొందరు వైసిపి కార్పొరేటర్లు కూడా బాలినేని వెంటే జనసేనలో చేరారు. కొందరు అంతకు ముందే ఎమ్మెల్యే దామచర్ల సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. మేయర్ కూడా చేరారు. ఇపుడు కార్పొరేటర్ల మధ్య కూడా ఐక్యత లేదు.నగరంలో జరిగే కొన్ని కార్యక్రమాలు, ఫ్రొటో కాల్, పనులు, పెత్తనం వద్ద వార్డుల్లోనే ఇరువర్గాల మధ్య రాజకీయపోరు నడుస్తోంది. బాలినేని వైసిపిలో ఉన్నంత కాలం గట్టిగానే ఉన్న ఎమ్మెల్యే దామచర్ల ప్రస్తుతం కూటమి ధర్మం ప్రకారం మౌనంగానే ఉన్నారు. ఇద్దరి మధ్య మాటల యుద్ధం ఆగింది. ఒకటీ, రెండు సందర్భాల్లో విమర్శలు చేసినా అవి నేరుగా లేవు. ఏదేమైనా వారి మధ్య రాజకీయంగా అంతర్గత పోరు మాత్రం ఆగలేదు. తాజాగా వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా పట్టణంలో జనసేన బాలినేని వర్గీయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కార్పొరేషన్ అధికారులు రాకపోకలకు ఆటంకంగా ఉన్నాయని తొలగించారు. దీనిపై జనసేన కార్పొరేటర్లు భగ్గుమన్నారు. దీని వెనుక ఎమ్మెల్యే దామచర్ల హస్తం ఉందనే భావనతో అసంతృప్తిగా ఉన్నారు. దామచర్ల నిజంగానే వాళ్ల ఫ్లెక్సీలు తొలగించాలని భావిస్తే నగరంలో ఒక్కటైనా పెట్టగలరా? అని దామచర్ల అనుచరులు ప్రశ్నిస్తున్నారు. కావాలనే దామచర్లకు ఆపాదించడం తప్ప మరొకటి కాదని వారు వాదిస్తున్నారు. ఇదే విషయాన్ని ఒంగోలు వచ్చిన మాజీ మంత్రి బాలినేని దృష్టికి ఆయన అనుచరులు కొందరు తీసుకుపోయారు. వ్యవహారం ఇద్దరి మధ్య అగ్గిని రాజేసింది. దామచర్ల తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారనే భావనలో బాలినేని ఉన్నారు. గురువారం ఉదయం తన నివాసంలో ఆయన అనుచరులతో కాసేపు మాట్లాడారు. తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను ఒంగోలులోనే పోటీచేస్తానని పరోక్షంగా దామచర్లను హెచ్చరిస్తూ చెప్పారు. జనసేన నుంచే పోటీచేస్తానని ,ఒక వేళ ఆపార్టీ నుంచి టిక్కెట్టు ఇవ్వకపోయినా ఇండిపెండెంటుగా నైనా పోటీచేస్తానని వ్యాఖ్యానించారు. ఇద్దరి మధ్య ఎలాంటి రాజకీయ వాతావరణం ఉందో బాలినేని తాజా వ్యాఖ్యలు విధితం చేస్తున్నాయి.

ఎంపీడీవోపై అత్యాచారయత్నం కేసు

ప్రజాశక్తి-తర్లుపాడు

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రోజువారీ వేతనానికి తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న దళిత మహిళపై ఎంపీడీవో అత్యాచారాయత్నానికి పాల్పడ్డాడు. తర్లుపాడు ఎస్ఐ బ్రహ్మానాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఎంపీడీవో కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేసే ఎస్సీ మహిళపై ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు తనకు ఫిర్యాదు వచ్చిందని తెలిపారు. గత సోమవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం తన గదిలోకి మంచినీరు తీసుకురావాలని బాధిత మహిళను ఎంపీడీవో ఆదేశించారు. నీరు తీసుకొని వచ్చిన మహిళను చేయి పట్టుకొని లాగి, అసభ్యకరంగా ప్రవర్తించాడు. భయాందోళనకు గురైన బాధితురాలు చేతిని గుంజుకోవడంతో గాయం కూడా అయింది. ఇంట్లో వారికి చెబితే ఏవిధంగా స్పందిస్తారో అనే భయంతో మరుసటి రోజు విధులకు హాజరు కాకుండా ఇంటి వద్దనే ఉండిపోయింది. బుధవారం తిరిగి విధులకు హాజరైంది. అయినా ఆ ఎంపీడీవోలో మార్పు రాకపోగా, అదే రోజు సాయంత్రం తన గదిలోని బాత్రూం శుభ్రం చేయాలని, బాత్ రూంలోకి వచ్చిన మహిల చేయి పట్టుకుని లాగాడు. భయంతో చేతులు గుంజుకోగా, మరో మారు చేతికి గాయం అయింది. దీంతో బాధితురాలు జరిగిన సంఘటనను తన భర్తకు వివరించి, భర్తతో సహా వచ్చి గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బ్రహ్మానాయుడు తెలిపారు.

లాల్-నీల్ మైత్రితోనే సెక్యులర్ రాజ్యాంగానికి రక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

భారత సెక్యులర్ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులు ఐక్యంగా పోరాటం చేయాల్సిందేనని నాగార్జున యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ అబ్దుల్ నూర్ భాషా, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్రమహాసభలు జరగనున్న నేపథ్యంలో డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో గురువారం మల్లయ్య లింగం భవనంలో 'సెక్యులర్ రాజ్యాంగం, లాల్-నీల్ మైత్రి అవసరం' అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రొఫెసర్ నూర్ భాషా మాట్లాడుతూ దేశ సంపద కొద్దిమంది కార్పొరేటర్లకు దోచిపెట్టడమే బిజెపి పాలన లక్ష్యమన్నారు. బిజెపి కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి మనువాదాన్ని అమలు చేయాలని చూస్తోందన్నారు. జల్లి విల్సన్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టుల ఐక్యతతోనే ఈ కుట్రలకు చెక్ పెట్టాలన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభల్లో లాల్-నీల్ మైత్రి ప్రధాన అజెండాగా ఉండబోతోందని తెలిపారు. కార్యక్రమంలో చావాలి సుధాకర్ రావు, ముప్పువరపు కిషోర్, పీకే రాజేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వక్తలు

రెండు కళాశాలల్లోనే 90 శాతం సీట్ల భర్తీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 15 ఇంజినీరింగ్ కాలేజీలు ఉండగా అందులో కేవలం రెండు కాలేజీలకు మాత్రమే 90 శాతం మంది విద్యార్థులు కౌన్సిలింగ్‌లో ఎంపిక చేసుకున్నారు. పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో 90 శాతం సీట్లు భర్తీ కాగా, చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో కూడా 90 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో 80 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. మిగతా కాలేజీల్లో సీట్లు భర్తీలో వెనుకబాటులో ఉన్నాయి. ప్రధానంగా ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంకా 600 సీట్లు మిగిలాయి. ఒంగోలు కేంద్రంగా ఉన్న పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎక్కువ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశములు కల్పించడంతో పాటు ఫ్యాకల్టీ మెయింటెన్స్‌లో ముందంజలో ఉన్నట్లు కాలేజీలో చదువుతున్న సీనియర్ విద్యార్థులు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో చేరాలకు చెందిన చీరాల ఇంజనీరింగ్ కాలేజీలో 432 సీట్ల కోట ఉండగా కేవలం 29 సీట్లే భర్తీ అయినట్లు సమాచారం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ మూడు కాలేజీలు తప్ప మిగతా కాలేజీల్లో 60 శాతం మాత్రమే సీట్లు భర్తీ అయినట్లు సమాచారం. రెండో కౌన్సిలింగ్‌లో ఇంకెన్ని సీట్లు భర్తీ చేసుకోవడానికి విద్యార్థులు ముందుకు వస్తారో వేచి చూడాలి.

గాయపడిన దుప్పికి చికిత్స చేస్తున్న దృశ్యం

కుక్కల దాడిలో అడవి దుప్పికి గాయాలు

ప్రజాశక్తి-సిఎస్ పురం

మండలంలోని వి.బైలు అటవీ ప్రాంతంలో కుక్కల దాడిలో ఓ అడవి దుప్పి గాయాల పాలైన సంఘటన చోటుచేసుకుంది. గురువారం ఉదయం గ్రామానికి సమీపంలోని పొలాల్లో కుక్కలు అడవి దుప్పిని తరుముకుంటూ వచ్చాయి. పొలాల్లో ఉన్న రైతులు వీటిని గమనించి కుక్కలను తరిమి అడవి దుప్పిని కాపాడారు. ఈలోపే పొట్ట కింద తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం అడవిదుప్పిని గ్రామంలోనికి తీసుకువచ్చి ఫారెస్ట్ అధికారులకు గ్రామస్తులు సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారులు పశువైద్యాధికారి మునీర్‌కు సమాచారం అందించి గాయపడిన దుప్పికి చికిత్స చేయించారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో ట్రాక్టర్‌లో అడవి దుప్పిని అడవిలోకి తీసుకుని వెళ్లి ఫారెస్ట్ అధికారులు వదిలివేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జగన్నాథ వెంకటేశ్వర్లు, ఎఫ్‌బిఓలు కేశవరావు, భారతి, ఫారెస్ట్ సిబ్బంది మాధవ, మాలాద్రి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-దొనకొండ

రోడ్డు ప్రమాదాల నివారణకు దొనకొండ ఎస్ఐ చర్యలు చేపట్టారు. దొనకొండ-మార్కాపురం రహదారిలో కెజీబీవీ మలుపు వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. బుధవారం జరిగిన ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంగతి తెలిసిందే. స్పందించిన ఎస్ఐ గురువారం రహదారి మలుపు వద్ద ఏపుగా పెరిగిన చిల్లచెట్లును యంత్రాలతో తొలగించారు. మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులతో పాటు స్పీడు బ్రేకర్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు ఎస్ఐ వివరించారు.

కంభంలో పట్టపగలే చోరీ

ప్రజాశక్తి-కంభం

కంభం పట్టణంలోని కాపవీధిలో రైతు మద్దూరి పుల్లయ్య ఉదయం పొలానికి వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగలగొట్టి దొంగలు బీరువాను పగులగొట్టి అందులో ఉన్న సుమారు 14 తులాల బంగారు ఆభరణాలు, రూ.40 వేల నగదును అపహరించారు. మద్దూరి పుల్లయ్య ఇంటికి రాగా తాళాలు పగలగొట్టి ఉండటంతో స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. కంభం సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు క్లూస్ టీం ద్వారా దర్యాప్తు చేపట్టారు. ఇటీవల కంభం గ్రామంలో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు ఇళ్లను వదిలి బయటికి వెళ్లాలంటే ఎప్పుడు ఏమి జరుగుతుందో అని బెంబేలెత్తిపోతున్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రాలు, జనావాసాలు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయాలన్నారు. వెక్టర్ నియంత్రణ, పరిశుభ్రత యాప్ నిర్వహణ కచ్చితంగా అమలు చేస్తూ ఎఎన్ఎంలు మరియు శానిటరీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడా కూడా నీరు నిల్వ ఉండకుండా, దోమలు వద్ధి చెందకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మురుగు కాలువలు సజావుగా శుభ్రం చేసేందుకు, అన్ని వసతిగహాల్లోను క్రమం తప్పక దోమల నివారణ మందులను వినియోగించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు జిల్లా మలేరియా అధికారి మధుసూదన్ రావు మాట్లాడుతూ దోమల నివారణకు క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. సమావేశంలో జడ్‌పి సిఇఒ బి.చిరంజీవి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వర రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ బాల శంకరరావు, ఇరిగేషన్ ఎస్ఇ వరలక్ష్మి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ సువర్ణ, డిఆర్‌డిఎ పీడీ నారాయణ, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస రావు, బీసీ వెల్ఫేర్ అధికారి నిర్మలజ్యోతి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి వరలక్ష్మి, డీడీ మైన్స్ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

వీరమల్లు సినిమాను తిలకిస్తున్న నరేంద్ర వర్మ

'వీరమల్లు'ను తిలకించిన నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' చిత్రాన్ని విడుదలైన తొలి రోజు గురువారం బాపట్లలో శాసన సభ్యులు నరేంద్ర వర్మతో కలిసి జనసేన నాయకులు విన్నకోట సురేష్ తిలకించారు. చిత్రం విడుదల సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ అభిమానుల సంబరాలు చేసుకున్నారు. కేకును పంచిపెట్టారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ చరిత్ర ఆధారంగా తెరకెక్కిన 'హరిహర వీరమల్లు' చిత్రం ప్రేక్షకులను అలరిస్తోందని చెప్పారు. ఈ చిత్రం అద్భుతమైన విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నటనతో మరోసారి ప్రేక్షకుల హృదయాలు కొల్లగొట్టారని, ఇది కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రమని చెప్పారు.

పుస్తకాలు అందజేస్తున్న జడ్‌పిటిసి ఉదయభాస్కర్

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల్లో నిర్వహిస్తున్న బీసీ బాలుర వసతి గృహంలోని 30 మంది విద్యార్థులకు భట్టిప్రోలు, అద్దేపల్లి పద్మశాలియ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో పుస్తకాలు జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి చేతుల మీదగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ గత 25ఏళ్ల నుండి పద్మశాలియ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక వార్షికోత్సవం నిర్వహిస్తూ విద్యార్థులకు పుస్తకాలు, ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. పద్మశాలియ సంఘాల విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి నగదు పురస్కారాలు అందించడం అభినందనీయమని అన్నారు. అధ్యక్షులు బట్టు మల్లికార్జు నరావు మాట్లాడుతూ సంఘ ఆధ్వర్యంలో అందజేస్తున్న ఈ సహాయాన్ని వసతి గృహ విద్యార్థుల సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో సంఘం కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ, టి బాలాజీ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న చైర్మన్ మించాల సాంబశివరావు

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి - చీరాల

పారిశుద్ధం, డ్రైనేజీలో ములుగు నీరు పారుదల విషయంలో మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించ కుండా ప్రత్యేక దృష్టి వహించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. పేరాల 5వ వార్డులో డ్రైనేజీ కాలువలు, పారిశుధ్యం, వినాయక గుడి సమీపంలో పైప్ లీకేజి పనులను ఆ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి, నరసింహరావు దంపతులతో కలసి గురువారం పరిశీలించారు. వార్డులోని సమస్యలను చైర్మన్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు పారిశుధ్య లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోనకూడదని అన్నారు. ఇకపై ప్రతి వార్డులో ఉదయాన్నే పర్యటించి ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తానని చెప్పారు. చెత్తా, చెదారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్, ఫాగింగ్ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీల సమస్యలు దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించకపోతే అంగన్‌వాడిలు సమ్మెబాట పట్టాల్సి వస్తుందని అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కారుసాల సుబ్బారావమ్మ హెచ్చరించారు. పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన అంగన్‌వాడీ కార్యకర్తలల జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో మాట్లాడారు. సమావేశానికి అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఝాన్సీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావమ్మ మాట్లాడుతూ ఇటీవల కాలంలో అంగన్‌వాడీల పోరాటాల ఫలితంగా ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ధర్నా చేసిన అనంతరం దీనిపై ప్రభుత్వ అధికారులు నెలాఖరులోపు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి అంగన్‌వాడి యూనియన్ నాయకులతో చర్చిస్తామని చెప్పారు. సమస్యలు పరిష్కరించకపోతే మరోమారు సమ్మెకు సిద్ధం కావాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ అన్ని యాప్‌లు అన్నీ కలిపి ఒకే యాప్‌గా రూపొందించి అంగన్‌వాడీలపై పని భారం తగ్గించాలని అన్నారు. అంగన్‌వాడీ సమస్యలు రాష్ట్ర క్యాబినెట్లో చర్చించి సత్వరమే పరిష్కరించాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, ప్రమీల, సీత, శైలశ్రీ, నిర్మల, మేరీమణి, బసవమ్మ, శారద, సుజీవని, బ్యూలా, అనిత ,హేమ, అంగన్వాడి జిల్లా, సెక్టారు కమిటీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ

సమిష్టి పోరాటమే విజయానికి తొలిమెట్టు

ప్రజాశక్తి - అద్దంకి

తొమ్మిది రోజుల నిరవధిక సమ్మె ఇంజనీరింగ్ కార్మికుల గొంతు వినేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించేందుకు కొద్దో, గొప్పో ఫలితం సాధించేందుకు తోడ్పడిందని ఇంజనీరింగ్ వర్కర్స్ నాయకులు ఉసురుపాటి శామ్యూల్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సమ్మె కాలంలో పడిన కష్టసుఖాలు పంచుకున్నారు. సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి చర్చలు జరుపుకుండా ఏకపక్షంగా జిఒ 124 విడుదల చేసిందని అన్నారు. తద్వారా వివిధ కేటగిరీల కింద రూ.3వేలు మాత్రం పెరుగుతుందని, ప్రధానమైన ఇతర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంజనీరింగ్ కార్మికులకు వర్తింపజేసే విధంగా నిర్ణయం తీసుకోలేదని, కనీస వేతనం అమలు చేయలేదని, వివిధ కేటగిరీల విధానాన్ని సవరించలేదని, కేవలం నామినల్‌గా జీతం మాత్రమే పెంచిందని అన్నారు. కార్మికులంతా ఐక్యంగా సాగించిన సమ్మె పోరాట ఫలితమే జీతం పెంపు తొలి విజయం మాత్రమేనని అన్నారు. సాధించుకోవాల్సిన హక్కులు, రాయితీలు ఇంకా చాలా ఉన్నాయని అన్నారు. రాబోయే కాలంలో వివిధ దశల్లో అవి సాధించుకునేందుకు కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ప్రజల అవసరాలు అర్థం చేసుకొని సామాజిక బాధ్యతగా సిఐటియు రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సమ్మె నుండి విధుల్లోకి వచ్చిన విషయాన్ని అధికార యంత్రాంగం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సమ్మె కాలంలో సంపూర్ణంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వివిధ ప్రజారంగాల కమిటీలకు, అధికార యంత్రాంగానికి, మున్సిపల్ పాలకవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి తిరుపతిరెడ్డి, ఆర్ కోటేశ్వరరావు, వి జాన్, జి పెద్దమార్క్, కె మారుతి, ఎం కోటయ్య, ఎ గోవిందరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు

సిపిఎం సానుభూతిపరుడు సురేష్ మృతి

ప్రజాశక్తి - బాపట్ల

పాత తరం కమ్యూనిస్టు కుటుంబానికి చెందిన సిపిఎం సానుభూతి పరుడు పట్టణంలోని ఉప్పరపాలెంకు చెందిన తుమ్మ సురేష్ (చిన్న బాబు) (49) గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య సిపిఎం నాయకులతో కలిసి సురేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కమ్యూనిస్టు ఉద్యమాలకు పెట్టింది పేరుగా నిలిచిన పట్టణంలోని ఉప్పరపాలెంకు చెందిన తుమ్మా సురేష్ ఆకస్మిక మృతి బాధాకరమని అన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడు సురేష్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గంగయ్య వెంట సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, కె నాగేశ్వరరావు, కె శరత్, సిపిఎం ఉప్పరపాలెం శాఖ కార్యదర్శి సుభాని, రాజు వెంకారెడ్డి, సుబ్బారెడ్డి, రంగారెడ్డి, న్యాయవాది రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని నూజిళ్ళపల్లి యుపి పాఠశాల నుండి బదిలీ అవుతున్న ఉపాధ్యాయులను పాఠశాల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు కేమా శ్రీనివాసరావు, బొజ్జ శ్యాంసుందర్, నూనె కైలాస బాబు, కల్వకుర్తి విజయ, కోటి నరసింహమూర్తి, బేతంపూడి గ్రేస్ మనోరమ, బక్కా శ్రావణిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదిలీ అవుతున్న ఉపాధ్యాయులు పాఠశాల్లోని విద్యార్థులకు రూ.5వేల విలువ చేసే నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, ఎరైజర్లను అందజేశారు. సన్మాన గ్రహీతలైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ నూజిళ్ళపల్లి యుపి పాఠశాలను వదిలి వెళ్ళటం బాధగా ఉందని, ఇక్కడి జ్ఞాపకాలు మర్చిపోలేకున్నామని అన్నారు. బదిలీ అవుతున్న కేమా శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం చాలా బాగా ఉందని అన్నారు. గ్రామంలో పాఠశాల పట్ల దాతృత్వం చూపేవారు చాలామంది ఉన్నారని అన్నారు. వారందరూ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అవటం మంచి పరిణామమని అన్నారు. నూజిల్లపల్లి సర్పంచ్ పెంట్యాల అరుణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మద్దినేని శోభలు మాట్లాడుతూ బదిలీ అవుతున్న ఉపాధ్యాయులు గత కొన్నేళ్లుగా పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంపని వెంకటేశ్వరరావు (జెవిఆర్), ఉపాధ్యాయులు కేమా వీరాంజనేయులు, వేల్పుల ఏడుకొండలు, బత్తుల లావణ్య పాల్గొన్నారు.

సన్మానం పొందుతున్న ఉపాధ్యాయులు

శిక్షణ ప్రారంభిస్తున్న మాజీ ఎంపిపి రాఘవయ్య

విద్యాభివృద్ధికి సహకారం అందించాలి

ప్రజాశక్తి - కారంచేడు

సమగ్ర విద్యా వృద్ధి సమాజ సహకారం తప్పనిసరని ఎంఇఒ ఎంవి సత్యనారాయణ అన్నారు. కారంచేడులోని గౌతమ బుద్ధ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో దగ్గుబాటి రాఘవయ్య చౌదరి భవనంలో 9, 10వ తరగతుల విద్యార్థులకు శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. ఈ విద్యా సంవత్సరం నుండి యార్లగడ్డ నాయుడమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రారంభమవుతుం దని తెలిపారు. మాజీ ఎంపీపీ డాక్టర్ యార్లగడ్డ రాఘవయ్య, సంఘ సేకకుడు చుండూరి రామయ్య మాట్లాడుతూ గ్రామం సర్వతో ముఖాభివృద్ధి చేయడమే ఉద్దేశం అన్నారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు యార్లగడ్డ సుబ్బారావు, మాజీ సర్పంచ్ ఊటుకూరి వెంకటేశ్వర్లు, దగ్గుబాటి ఆంజనేయులు, జిఎస్ఆర్ ఆంజనేయులు, యార్లగడ్డ శ్రీనివాసరావు, పాపారావు పాల్గొన్నారు. సమావేశానికి ముందు సరస్వతి దేవి, సంఘ సేవకుడ్డు దుర్గయ్యబాబు, గౌతమబుద్ద చిత్రపటాలకు పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉపాధ్యాయులు పావులూరి శ్రీనివాసరావు, మురళి, రాజేష్, శ్రీరామకృష్ణ, శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు మంత్రి గొట్టిపాటి రాక

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని మక్కెనవారిపాలెంలో జరిగే సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పాల్గొంటారని తెలుగుదేశం నాయకులు మక్కెన జగదీష్ తెలిపారు. కొమ్మాలపాడు యుపి పాఠశాల్లో ఉచిత సైకిళ్లను పంపిణీ చేస్తారని అన్నారు. అనంతరం సుపరిపాలన తొలి అడుగులో పాల్గొంటారని తెలిపారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలి

ప్రజాసంఘాల ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రజలకు పెనుభారంగా పరిణమించే స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సర్ ఛార్జీల పేరుతో పెంచిన విద్యుత్ భారాలను రద్దు చేయాలని కోరింది. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ప్రజాసంఘాల ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం గురువారం నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, ఎఐఎఫ్‌టియు(న్యూ) జిల్లా కార్యదర్శి ఎంఎస్ సాయి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో స్మార్ట్ మీటర్లు ఇళ్లకు వద్దు, ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలి, విద్యుత్ భారాలను వెనక్కి తీసుకోవాలని, ఈనెల 26 నుంచి ఆగస్ట్ 5 వరకూ కాలనీలలో ప్రజల నుంచి వినతి పత్రాలు సేకరించి విద్యుత్ భవన్ వద్ద ధర్నా చేపట్టాలని తీర్మానం చేశారు. అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిసాన్ సంయుక్త మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ విద్యుత్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గింపు లాంటి 176 హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రజలను దోచే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ఆయన కోరారు. సిఐటియ జిల్లా కార్యదర్శి గంటేనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలను తగ్గించక పోగా ప్రభుత్వం 2023-24లో ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.9412 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపించారు. యూనిట్‌కి రూ.40 పైసల చొప్పున ట్రూ అప్ ఛార్జీలు విధించడంతో పాటు రూ. 2869 కోట్లు అదనంగా వసూలు చేసి, ఇప్పుడు మరో రూ .6543 కోట్లు భారం మోపుతున్నట్లు దుయ్య బట్టారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య మాట్లా డుతూ స్మార్ట్ మీటర్లు కేవలం ఆర్థిక భారమే కాదని,గహ విద్యుత్ వినియోగాన్ని దూరం నుంచి నియంత్రించే పరికరం అని తెలిపారు. ఎఐటియు జిల్లా కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జజ్జూరి జయంతిబాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ను వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలితకుమారి, దాసరి సుందరం, సిఐటియు నాయకుడు తంగిరాల మహేష్, పౌర సంఘాల సమాఖ్య నాయకులు జి.రమేష్, నాయకులు దామా శ్రీనివాసులు, మున్వర్ బాషా, బి. రఘురాం, తంబి శ్రీనివాసులు, ఎల్. రాజశేఖర్, వీరస్వామి, ఆల్ పెన్షనర్స్ అండ్ విశ్రాంత పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి. శేషయ్య, కోశాధికారి బివి. రావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

26 27 తేదీల్లో మాగుంట పర్యటన

ప్రజాశక్తి ఒంగోలు కలెక్టరేట్ :

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 26 27 తేదీల్లో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. 26న ఉదయం 11 గంటలకు పెద్దదోర్నాల మండలంలో జరిగే సుపరిపాలనలో తొలి అడుగు, ఎన్‌టిఆర్ విగ్రహ ఆవిష్కరణ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో కలసి పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు కొనకనమిట్ల మండలం గొట్లగట్టు, చినారికట్ల గ్రామాలలో నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్ర ంలో స్థానిక ఎమ్మెల్యే మంత్రులతో కలసి పాల్గొంటారు. 27న ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.10 గంటలకు ఒంగోలు అంబేద్కర్ భవనంలో నెప్పల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విశ్రాంత మిలిటరీ అసోసియేషన్ నిర్వహింస్తున్న కార్గిల్ విజయ్ దివస్‌లో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుతో కలసి పాల్గొంటారు 10.30 గంటలకు సంతనూతలపాడులో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ ప్రమాణ స్వీకారంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి పాల్గొంటారు.

పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు : ఫ్లోరోసిస్ నియంత్రణలో భాగంగా గురువారం జిల్లా ఫ్లోరోసిస్ బృందం నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలు బాలికల గురుకుల పాఠశాలను, రాపర్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తొలుత ఆర్‌బిఎస్‌కె జిల్లా కోఆర్డినేటర్ డాక్టరు కె.నాగార్జున ఫ్లోరోసిస్ జిల్లా అధికారి డాక్టరు వి.అనిల్ కుమార్ బృందం పాఠశాలలోని తాగునీటిని పరిశీలించి ఆహర పదార్ధాలను వాటిని భద్రపరిచే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లొరైడ్ అధికంగా ఉండటం వలన కలిగే దంత మరియు ఎముకల సమస్య ఫ్లోరోసిస్ అన్నారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్నిషియన్ అంజిరెడ్డి, హెచ్‌ఎం మాధవి, స్టాఫ్ నర్సు రమ, అమ్మనబ్రోలు ప్రాథమిక వైద్యశాల డాక్టరు ప్రసాదు బాబు, ఎంపిహెచ్‌ఇఓ విజయ్ చంద్, ఎంఎల్‌హెచ్‌పి బేబిరాణి, ఏఎన్‌ఎం అరుణ, ఆశావర్కర్ రమ, కంటి నిపుణులు అబ్దుల్ రపూప్ పాల్గొన్నారు.

సిఎం చిత్రపటాలు అందజేత

ప్రజాశక్తి-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8,13 వార్డు సచివాలయాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి చిత్రపటాలను టిడిపి నాయకుడు గుడిపాటి ఖాదర్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి కనిగిరి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ యూత్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, కనిగిరి అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ఎపి గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం 7వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 17, 18 తేదీల్లో ఒంగోలులో నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి తెలిపారు. సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం స్థానిక ఎల్‌బిజి భవన్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పివి.ఆంజనేయులు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం పెద్దబ్బాయి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెలు, మేకల పెంపకందార్లు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభల్లో చర్చించి పరిష్కారాల కోసం కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రెండు కోట్లకు పైగా గొర్రెలు, మేకల సంపద ఉందన్నారు. దాదాపు నాలుగు లక్షల కుటుంబాలు ఈ వత్తిపై ఆధారపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు ఈ వత్తిని సరైన రీతిలో ప్రోత్సహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు. మేత, నీరు, పశు వైద్యుల కొరత లాంటి సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గొర్రెలు చనిపోతే బీమా సౌకర్యాలు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. పశువులకు అవసరమైన మందులు, టీకాలు, డీ వార్మింగ్‌కు నిధులు సరిపోవడం లేదన్నారు. పశువుల పోరంబోకు భూములు, దారులు ఆక్రమణకు గురవుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇచ్చి పెంపకందార్లను ప్రోత్సహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒంగోలులో నిర్వహిస్తున్న మహాసభల్లో పెంపకందారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట తిరుపతిరావు, నాయకులు పూసపాటి వెంకట్రావు, బుర్రి ఆంజనేయులు, బజారు, జయరాం పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలి

సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని కోరుతూ సిపిఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని అమ్మనబ్రోలు, ఉప్పుగుండూరు గ్రామాల్లో గురువారం ఇంటింటిని సందర్శించి కరపత్రాలు పంపిణీ చేశారు. స్మార్ట్ మీటర్లు వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పిస్తూ ఈనెల 27న ఉప్పుగుండూరు, 28న అమ్మనబ్రోలు గ్రామాల్లో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిసఉతన్న సదస్సులను జయప్రదం చేయాలని కోరారు. బాగున్న విద్యుత్ మీటర్‌ను తొలగించి ఆదానీ కంపెనీ వారు స్మార్ట్ మీటర్‌ను బిగించడానికి వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని ప్రజాసంఘాల నాయకులు జయంతిబాబు, శ్రీకాంత్ తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా మోసపూరిత మాటలు చెప్పి బిగించే స్మార్ట్ మీటర్ల వల్ల శాశ్వతంగా ప్రజలపై విపరీతమైన భారాలు పడతాయన్నారు. క్రమంగా విద్యుత్ పంపిణీ కూడా ఆదానీ లాంటి బడా కంపెనీల చేతిలోకి వెళ్ళిపోతుందని ఆ ప్రమాదాలు గుర్తించి ఆదిలోనే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సదస్సుల్లో ప్రజలు విరివిగా పాల్గొని స్మార్ట్ మీటర్ల కలిగే నష్టాలను తెలుసుకొని వాటిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావెళ్ళ వెంకట్రావు,యు.వెంకటేశ్వర్లు, జి.బసవపున్నయ్య, కండ్లగుంట శ్రీనివాసరావు, అత్తంటి సురేష్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

గుర్రం జాషువాకు ఘన నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

గాన కోకిల, మహాకవి కీర్తిశేషులు గుర్రం జాషువా 54వ వర్ధంతి స్థానిక ప్రకాశం భవన ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాషువా కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన్న ఓబులేసు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మా నాయక్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, చప్పిడి వెంగళరావు, కోటి మాదిగ, రవికుమార్, దళిత కవులు కత్తి కళ్యాణ్, ఎజ్రా శాస్త్రి, కార్యాలయ పర్యవేక్షకులు డి. మధుసూధనరెడ్డి, సహాయ సంక్షేమాధికారి రబియా బేగం, వసతి గహ సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, అధికారం చేపట్టి ఏడాది గడిచినా ఉద్యోగులకు కనీసం ఒక్క డిఎ కూడా ఇవ్వలేదని ఎపి గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ ఆవుల రాధాకష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. క్యాబినెట్ సమావేశంలో డిఎ లేదా మధ్యంతర భతి (ఐఆర్) ప్రకటిస్తారన్న ఆశలు నిరాశగా మారాయన్నారు. గత ప్రభుత్వం లాగే కూటమి ప్రభుత్వం కూడా బకాయిల చెల్లింపును పూర్తిగా విస్మరించిందన్నారు. దాదాపు రూ. 21,800 కోట్ల పెండింగ్ బకాయిలు ఉన్నాయన్నారు. వేల కోట్లు ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేస్తూ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం కనీసం దష్టి సారించక పోవడం దుర్మార్గమని విమర్శించారు. వెంటనే రెండు డిఎలు, ఐఆర్ మంజూరు చేసి, పెండింగ్ బిల్లులు దశలవారీగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

పొగాకు బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ : ఒంగోలు రీజియన్ పరిధిలోని రైతులు 9,426 పొగాకు బేళ్లను గురువారం అమ్మకాని తెచ్చారు. అందులో 5,952 బేళ్లఅమ్ముడు పోయాయి. వివిధ కారణగాల చేత 3,494 బేళ్లను తిరస్కరించారు. నల్లరేగడి నేలల పరిధిలోని ఒంగోలు 1,2, వెల్లంపల్లి, టంగుటూరు, కొండపి వేలం కేంద్రాల్లో 4,406 బేళ్లను అమ్మకాని తెచ్చారు. అందులో 2828 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 1,577 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.281, కనిష్ఠ ధర రూ.159, సరాసరి ధర రూ.203.40 పైసలు పలికింది. లైట్ సాయిల్ పరిధిలో పొదిలి, కనిగిరి,కందుకూరు 1,2 కలిగిరి, డిసిపల్లి వేలం కేంద్రాలకు రైతులు 5,020 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. 3123 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 1917 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.280, కనిష్ఠ ధర రూ.150, సరాసరి ధర రూ.216.16 పైసలు పలికింది.

'మానవతా' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-దర్శి

మానవతా స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎస్‌ఐ ఎం.మురళి తెలిపారు. ఎస్‌ఐ రూ.600 రుసుమును చెల్లించి సంస్థ సభ్యత్వాన్ని గురువారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లడుతూ ప్రజలందరి సహకారంతో నడిచే సంస్థ కాబట్టి, అందరూ సంస్థకు సహకరించాలన్నారు. సంస్థకు ఎల్లవేళలా పోలీసుశాఖ నుంచి సంపూర్ణ సహకారముంటుందన్నారు. డైరెక్టర్ కపురం శ్రీనివాసరెడ్డి మాట్లడుతూ పేదలకు సంస్థ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రంలో గుర్రం ప్రసాదు, సంస్థ న్యాయసలహా మండలి అధిపతి గడ్డి శ్రీనివాసులు, ఇసి మెంబర్ రోషారావు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న గ్రంథపాలకుడు

గుర్రం జాషువాకు ఘన నివాళి

ప్రజాశక్తి - సంతమాగులూరు

గ్రంథాలయం ఆవరణలో గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయ పితామహులు పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య జయంతి, సంఘసంస్కర్త, కవి కోకిల గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా వారిరువురి చిత్రపటాలకు పూలమాల వేసి గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారిరువురు దేశానికి చేసిన సేవలు కొనియాడారు.

చెక్కు అందజేస్తున్న దగ్గుబాటి చౌదరి

పేద విద్యార్థులకు చేయూత

ప్రజాశక్తి - కారంచేడు

ఆర్థికంగా పేదవారైనప్పటికీ విద్యార్థుల మంచి మార్కులతో ముందడుగు వేయడం హర్షించదగ్గ విషయమని గ్రామ ప్రముఖుడు దగ్గుబాటి చౌదరి అన్నారు. మంచి మార్కులు వచ్చినప్పటికీ ఆర్థిక పరిస్థితులు సహరించని అనేక మంది విద్యాభ్యాసాన్ని ముందుకు తీసుకెళ్ళలేక ఉన్నత విద్య చదవలేక పోతున్నారని, అలాంటి వారికోసం గ్రామానికి చెందిన తాళ్ళూరి పూర్ణచంద్రరావు ఆర్థిక సహాయం అందజేశారు. అమెరికాలోని హ్యూస్టన్‌లో ఉద్యోగరీత్యా స్థిరపడ్డ ఆయన ప్రతి ఏటా పేద విద్యార్థులకు సాయం అందిస్తున్నారు. కారంచేడులోని చౌదరి నివాసంలో పదవ తరగతి చదువుతున్న 12మంది విద్యార్థులకు రూ.3లక్షలు విలువైన చెక్కులు గురువారం అందజేశారు. స్థానిక ఉపాధ్యాయుడు పావులూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తాళ్లూరి పూర్ణచంద్రరావు (చెన్ను) రెండు దశాబ్దాలుగా క్రమం తప్పకుండా పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించి, వారి భవిష్యత్తు బంగారు మయం చేశారని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీహర్ష

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సెక్టార్ మీటింగ్ గురువారం నిర్వహించారు. సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష మాట్లాడారు. అన్ని గ్రామాల పరిస్థితులపై సమీక్షించారు. ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడీలు కేంద్రాలు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని చెప్పారు. చేతులు కడుక్కోకపోతే వచ్చే వ్యాధుల గురించి వివరించాలని అన్నారు. చేతులు ఎలా కడుక్కోవాలో వివరించాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని నివేదిక ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ చంద్రశేఖరరావు, సూపర్వైజర్ నాగేశ్వరావు, ఫార్మసిస్ట్ చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, హెచ్‌వి సునంద, ఎఎన్‌ఎం ఆమని, సులోచన, సలోమి, నూర్జహాన్, షకీలా, అనంతలక్ష్మి, స్టాఫ్ నర్సులు నరసమ్మ, ధనలక్ష్మి, బేగం పాల్గొన్నారు.

'పి4' ద్వారా పేదరిక నిర్మూలన : కలెక్టర్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

'పి4' ద్వారా పేదలైన బంగారు కుటుంబాలు లబ్ధి పొందుతాయని కలెక్టర్ వెంకట మురళి అన్నారు. ఆయన దత్తత తీసుకున్న 10 ఎస్టి లబ్ధిదారులతో గురువారం ముఖాముఖి నిర్వహించారు. మండలంలోని బలుసుల పాలెం, ఆరుంబాక, తూర్పుపాలెం పంచాయతీల పరిధిలోని 10ఎస్టి బంగారు కుటుంబాలతో మార్గదర్శి అయిన కలెక్టర్ మాట్లాడారు. సమస్యలను, వారికి అవసరమైన వివిధ రకాలైన పథకాలను మంజూరు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా ప్రవేశపెట్టిన పి4 బంగారు కుటుంబాలతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరుగుతుందని అన్నారు. లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు పక్కా గృహాలు లేవని, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు లేవని, ఆటోలు కావాలని, వ్యవసాయ పనిముట్లు కావాలని కోరారు. వారందరికీ కొద్ది మేర ఆర్థిక సహాయంతో పాటు తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు మంజూరు చేసి అభివృద్ధి పథంలో పయనించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన 10 ఎస్టి ఎరుకల కుటుంబాలను దత్తత తీసుకున్నానని తెలిపారు. వీరి పిల్లలకు చక్కని విద్య అందించేలా, భర్తను కోల్పోయిన ఒక లబ్ధిదారు కుమార్తెకు భరోసా కల్పించే విధంగా వారి ఇద్దరు

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

పిల్లలకు మిషన్ వాత్సల్య పథకాన్ని అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు అందరికీ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు అందజేయాలని ఎంపిడిఓను ఆదేశించారు.రేపల్లె ఆర్డీఒ ఎన్ రామలక్ష్మి, డిఆర్డిఎ పిడి శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి ప్రణయ్, అధికారులు రాజు, ఎంపిడిఒ షేక్ సుభాని, తహశీల్దారు పద్మావతి పాల్గొన్నారు.

బాపట్ల : ప్రభుత్వ ఉద్యోగులు 'పి4 పథకం' అమలులో భాగస్వాములై పేదరిక నిర్మూలనకు సమిష్టి కృషి చేయాలని గుంటూరు జెడ్‌పి డిప్యూటీ సిఇఒ చొప్పర కృష్ణ కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు 'పి4 పథకం'పై అవగాహన కల్పించారు. ఎంపిడిఓ బాబురావు, డిప్యూటీ ఎంపిడిఓ జి రామకృష్ణ మాట్లాడుతూ డిప్యూటి సిఎం శనివారం బాపట్ల పర్యటన సందర్భంగా ప్రత్యేక పారిశుద్ధ్యం చేపట్టి ఆయా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.

చిన్నరైతుల బర్లీ పొగాకు కొనుగోలు

ప్రజాశక్తి - చిన్నగంజాం

పొగాకు కొనుగోలు సజావుగా జరిగేటట్లు చూడాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న అన్నారు. మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని పొగాకు కొనుగోలు కేంద్రంను ఆయన ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. తగిన నాణ్యత ప్రమాణాలు, 20 శాతం లోపు తేమ పరిశీలించి కొనుగోలు సజావుగా జరిగేట్లుగా సూచనలు ఇచ్చారు. మార్క్‌ఫెడ్ డిఎం కరుణశ్రీ, తహశీల్దారు జె ప్రభాకర రావు, ఎఒ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పర్చూరు : నియోజకవర్గంలో నల్లబర్లీ పొగాకు సాగు చేసిన చిన్న, సన్న కారు రైతుల నుండి మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు మార్క్‌ఫెడ్ జిల్లా డిఎం కరుణశ్రీ తెలిపారు. పర్చూరు, యనమదుల, మార్టూరు, యద్దనపూడి, పంగులూరు, ఇంకొల్లు తదితర 11 పొగాకు కేంద్రాల నుండి 210 టన్నుల పొగాకు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. సోమవారం నుండి ఈ వారం అంతా చిన్న సన్నకారు రైతుల నుండి బర్లీ పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభం నుండి ఇప్పటి వరకు 1800 మంది రైతుల నుండి బర్లీ పొగాకును కొనుగోలు

పొగాకు పరిశీలిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న

చేశామని చెప్పారు. అన్ని కేంద్రాలు కలిపి 3.3వేల టన్నుల బర్లీ పొగాకు ఇప్పటివరకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినట్లు తెలిపారు.

అద్దంకి : పొగాకు రైతులు గ్రేడింగ్ తప్పనిసరిగా చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వెళ్లాలని అద్దంకి, కొరిశపాడు ఎఒలు కొర్రపాటి వెంకటకృష్ణ, రామ్మోహనరెడ్డి తెలిపారు. తమ్మవరంలోని కొనుగోలు కేంద్రాన్ని అద్దంకి, కొరిశపాడు మండలాల వ్యవసాయ అధికారులతో కలిసి కొనుగోలు ప్రక్రియ పరిశీలించారు. రైతులు గ్రేడింగ్ బాగా చేసుకున్నట్లయితే రూ.12వేలు లభిస్తున్నదని, మీడియం రకం రూ.9వేలు, రూ.6వేలు లభిస్తున్నదని తెలిపారు. కార్యక్రమలో రావినూతల సొసైటీ సీఈఓ కొల్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బర్లీ పొగాకు కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - పంగులూరు

కొనుగోలు కేంద్రం దగ్గరే నల్లబర్లీ రైతుల పొగాకు కొనాలని, గోడౌన్లు లేవనే పేరుతో గోడౌన్లు దగ్గరకు రైతులను పొగాకు తీసుకు రమ్మనడం సరైనది కాదని, కొనుగోలు కేంద్రం నుండి గోడౌన్ల దగ్గరకు ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు డిమాండ్ చేశారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడులో సొసైటీ గోడౌన్ దగ్గర జరుగుతున్న నల్లబర్లి పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న కొనుగోలను పరిశీలించారు. ఇప్పటికే రైతులు అనేక రకాలుగా బర్లి పొగాకు వేసి ఇబ్బందులు పడుతున్నారని, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు కూడా రైతులనే పెట్టుకోమనటం సరైనది కాదని అన్నారు. ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు ప్రభుత్వమే బరాయించాలని, రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రోజుకు కనీసం వెయ్యి క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేస్తేనే రైతులకు న్యాయం జరగదని అన్నారు. ప్రభుత్వం నల్లబర్లి పొగాకు సాగు నిషేధించడంతో పాటు ప్రత్యామ్నాయ పంటలుగా ఏ పంటలు సాగు చేయాలో సూచించాలని కోరారు. ప్రత్యామ్నాయ

పొగాకు కొనుగోలు కేంద్రంలో ప్రాసెసింగ్ చేస్తున్న దృశ్యం

పంటలు సూచించడంతోపాటు వాటికి మార్కెట్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఏడాది పొగాకుకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగులో ప్రతి ఏటా నకిలీలు రాజ్యం ఏలుతున్నయని అన్నారు. కంకి దిగుబడి, గింజపోసుకోవడం పరిశీలించి విత్తనాలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం వీటిపై సరైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. ప్రభుత్వం ఈ ఏడాదైన మొక్కజొన్నలో నకిలీలపై జోక్యం చేసుకోవాలని అన్నారు. నకిలీలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకొని, మంచి విత్తనాలు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

కేక్ కట్ చేస్తున్న కళాశాల సెక్రెటరీ వనమా రామకృష్ణారావు

సెయింట్ ఆన్స్‌లో సీట్లు భర్తీ

ప్రజాశక్తి - వేటపాలెం

ఎపి ఇంజినీరింగ్, అగ్రికల్చర్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 నందు కన్వీనర్ కోటాలో సెయింట్ ఆన్స ఇంజినీరింగ్ కళాశాల్లో 100 శాతం సీట్లు భర్తీ అయినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం వేడుకలు నిర్వహించారు. 2001లో స్థాపించన తమ కళాశాల న్యూఢిల్లీ ఎఐసిటిఇ గుర్తింపు, కాకినాడ జెఎన్‌టియు శాశ్వత గుర్తింపు, ఐదు సార్లు ఎన్‌బిఎ గుర్తింపు, రెండు సార్లు నాక్ 'ఏ' గ్రేడ్ గుర్తింపు, యుజిసిచే 2ఎఫ్ 12బి ద్వారా గుర్తింపు, ఎపి ప్రభుత్వం ద్వారా 'ఎ' గ్రేడ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ద్వారా శాశ్వత గుర్తింపు, టైమ్స్ ఆఫ్ ఇండియా సిఇజిఆర్ సంస్థల సర్వేలో దేశంలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంజినీరింగ్ విద్య అందజేస్తున్నట్లు ప్రిన్సిపాల్ జగదీష్ బాబు తెలిపారు. విద్యార్థులకు విద్యను అందజేయుటంలో అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తూ బిటెక్ నందు 9 స్పెషలైజేషన్స్ బ్రాంచీలైన సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, ఇఇఇ, ఇసిఇ, సిఎస్ఇ, ఎఐఎంఎల్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటి, డేటా సైన్స్ కోర్సులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యా అర్హతలతో కూడిన అధ్యాపక బృందం, ఉన్నత ప్రమాణాలతో అత్యంత ఆధునిక ల్యాబొరేటరీలు విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందేందుకు నిరంతరం శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కళాశాలలో జాతీయ, అంతర్జాతీయ సదస్సులు నిర్వహించటం ద్వారా విద్యార్థులకు పరిశ్రమల్లోని ఆధునిక టెక్నాలజీలపై సరియైన అవగాహన పెంపొందించు కొనటానికి తోడ్పడుతుందని అన్నారు. మాక్ 'ఇంటర్వ్యులు, గ్రూప్ డిస్కషన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రజెంటేషన్ స్కిల్స్, కెరియర్ ప్లానింగ్ వంటి విషయాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తుందని తెలిపారు. వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బారి కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌డి అక్రిడిటేషన్స్ డైరక్టర్ సి సుబ్బారావు, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ఆర్‌వి రమణ మూర్తి, హెచ్‌ఒడిలు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా సేవలో పుట్టంరాజు దంపతులు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని గోపాలపురం డిపిఇపి పాఠశాల్లో పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ తరపున పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, శైలజ వారి మనుమడు సాయి హర్ష పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రి గురువారం అందజేశారు. రూ.5500 విలువైన పలకలు, నోటు పుస్తకాలు, పెన్సిళ్ళు తదితర విద్యా సామగ్రి చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం భీమని వెంకట రత్నం మాట్లాడుతూ విశ్రాంత హెచ్‌ఎం అయిన శ్రీరామచంద్రమూర్తి అనేక పాఠశాలలకు తమ తల్లితండ్రుల స్మృతిగా విద్యా సామాగ్రి అందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. పుట్టంరాజు దంపతులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జానకీదేవి, చప్పిడి శ్రీనివాసులు, సువర్చల, మేరీ సుభాషిణీ పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కొమ్మాలపాడు, ఏల్చూరు గ్రామాల మధ్యనున్న నాగేంద్ర స్వామి పుట్ట సమీపంలో అద్దంకి, నార్కెట్ పల్లి రహదారిపై గత బుధవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తిని వాహనం ఢీ కొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు. మృతదేహం రోడ్డుపైనే ఉండడంతో అటుగా వచ్చే వాహనాలు తొక్కుకుంటు వెళ్ళాయి. మృతుని మొహం గుర్తుపట్టలేనంతగా మారింది. చుట్టుపక్కల గ్రామాల్లో లేదా మండలాల్లో ఎవరైనా వ్యక్తులు కనపడని ఎడల సమాచారం కొరకు 91211 02168 నెంబర్‌కు ఫోన్ చేసి తనను సంప్రదించాలని కోరారు.

కరపత్రాలతో వైద్య సిబ్బంది, విద్యార్థులు

టిబి నివారణపై అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

పాఠశాల స్థాయిలో విద్యార్థులకు టీబీ (క్షయ) వ్యాధిపై అవగాహన కల్పించాలని టీబి నిర్మూలన విభాగం జిల్లా అధికారులు సూచించారు. పట్టణంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు టిబి ముక్త భారత్ అభియాన్ ప్రచార అవగాహన కల్పించారు. పాడిసన్ పేట, యుపిహెచ్‌సి, బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల్లో లెప్రసీ, టిబి, ఎయిడ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గటం, దగ్గినప్పుడు కళ్లెలో రక్తం రావటం, రాత్రిపూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే టీబి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణైతే ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. టిబి వ్యాధి గ్రస్తులు క్రమం తప్పకుండా ఆరు నెలలపాటు మందులు వాడితే వ్యాధి నయం అవుతుందని తెలిపారు. ఆరు నెలల్లో ప్రభుత్వం వ్యాధి గాస్తుల బ్యాంకు ఖాతాల్లో నెలకు రూ.వెయ్యి చొప్పున జమ చేస్తారని తెలిపారు.

సచివాలయ సిబ్బందిని సత్కరిస్తున్న ఉద్యోగులు

ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం సచివాలయం1, 2లోని ఉద్యోగులు బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళుతున్న సందర్భంగా పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. సర్పంచి మాచర్ల కోటేశ్వరావు అధ్యక్షతన ఉద్యోగుల బదిలీ వీడ్కోలు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరావు మాట్లాడుతూ ఉద్యోగులు విధివిధానాల్లో అలసత్వం వహిస్తే ఉద్యోగులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించలేరని అన్నారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన టార్గెట్లను విధిగా నిర్వహించడం ద్వారా ఉన్నతాధికారుల మన్ననలు, ప్రజల ఆశీస్సులు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మాచర్ల నాగరాజు, అనగాని ఏడుకొండలు, మాచర్ల హేమ సుందరరావు, పంచమర్తి హేమంత్ కుమార్, సంగాబత్తిని వెంకటేశ్వరరావు, గాత్రం బాలకృష్ణ, గట్టు శ్రీనివాసరావు, విఆర్ఓ ఎన్ లక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధి పనులపై విచారణ చేస్తున్న ఎపిడి సువార్త

ఉపాధి పనులపై విచారణ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని తూర్పు తక్కెలపాడులో ఉపాధి హామీ పనులపై బాపట్ల ఎపిడి సువార్త గురువారం విచారణ జరిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన విచారణలో ఉపాధి పనిలో హాజరు విషయంతో పాటు నగదు చెల్లింపులపై రికార్డులను పరిశీలించారు. తాను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టానని తెలిపారు. ఈ పనులకు సంబంధించి ఫిర్యాదు దారులు, సిబ్బందిని విచారించానని తెలిపారు. విచారణ చేసిన విషయాలకు సంబంధించి అంశాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఓ సంతోషం, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాప్య పెన్షన్లు ఇప్పించండి అయ్యా!

ఎమ్మెల్యే కొండయ్యకు వృద్ధుల వేడుకోలు

కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - వేటపాలెం

'వృద్ధాప్య పెన్షన్ మాకు రావటం లేదయ్యా. పింఛన్ ఇచ్చి పుణ్యం కట్టుకోండి.' అంటూ శాసన సభ్యులు కొండయ్యను వృద్ధులు వేడుకొన్నారు. మండలంలోని రావూరి రోడ్డుకు ఇరువైపులా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన శాసన సభ్యులు కొండయ్య వద్ద వృద్ధులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నట్లు వృద్ధులు గోడు వెళ్ళబోసుకున్నారు. వృద్ధుల వివరాలు తీసుకొని జాబితా తయారు చేయాలని సచివాలయ సిబ్బందిని ఎంఎల్ఎ ఆదేశించారు. తొలుత ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ప్రభుత్వం ప్రచురించిన కరపత్రం అందజేశారు. రాబోయే రోజుల్లో చేయనున్న అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గ్రామాల్లో ప్రతి సమస్య పరిష్కరించేందుకు పటిష్ట ప్రణాళిక రచించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో తొలి విడతలో రోడ్లు, డ్రైన్లు, మంచి నీటికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేసేలా ప్రభు త్వం కృషి చేస్తుందని అన్నారు. సిఎం చంద్రబాబు రైతుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. కార్య క్రమంలో టిడిపి నాయకులు నాసిక వీరభద్రయ్య, జాగా బత్తుని పోతురాజు, పలపోలు శ్రీనివాసరావు, ఆవుల అశోక్ కుమార్, పాలకం చంద్రశేఖర్, షేక్ షమీం, గొల్ల పాలు కృష్ణ, కొత్త నాగరాజు, ప్రత్తి వెంకట సుబ్బారావు, ఎపిఎం కాటి అంజిబాబు, పంచాయతీ సెక్రటరీలు బాలిక సురేంద్ర, టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చీరాల : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు. ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను వివరించారు. పట్టణంలోని 29వ వార్డులో ఇంటింటి వెళ్లి ప్రభుత్వ పథకాలు, చేసిన అభివృద్ధి వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, 29వ వార్డు ఇంచార్జ్ వల్లెపు వేణు, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్, టిడిపి మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, పిఎసిఎస్ చైర్మన్ కోటి మోహన్ కృష్ణ పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

కేబుల్ వైర్ల తొలగింపుపై ఆపరేటర్ల నిరసన

ప్రజాశక్తి - బాపట్ల

అక్రమంగా కేబుల్ వైర్ల కత్తిరింపు వ్యవహారంపై ఎసిటి నెట్వర్క్ ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఎసిటి కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎసిటి కేబుల్ ఆపరేటర్ల సంఘం నాయకులు విన్నకోట వీరయ్య నాయుడు, పరిశా రమేష్ గౌడ్ మాట్లాడారు. తొలిసారిగా కేబుల్ రంగం రోడ్డెక్కాల్సి వచ్చిందని అన్నారు. అక్రమంగా కేబుల్ వైర్లు కత్తిరించటం వంటి చర్యలతో కేబుల్ రంగంపై ఆధారపడిన కేబుల్ ఆపరేటర్లకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఇదంతా అధికార టిడిపి అండతో కొనసాగుతుందని ఆరోపించారు. దీంతో కేబుల్ రంగం ఇప్పుడు చిక్కుల్లో పడిందని అన్నారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న వైర్లను మున్సిపల్ సిబ్బంది ఇటీవల తొలగించారని పేర్కొన్నారు. దాన్ని సరి చేసుకొని కుదుటపడే సమయంలో ఏకంగా 10చోట్ల కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు కత్తిరించారని అన్నారు. ప్రధాన రహదారుల్లో కేబుల్ వైర్లను తొలగించడంతో కొన్ని వేల టివిలకు అంతరాయం ఏర్పడిందని అన్నారు. అర్ధరాత్రి కేబుల్ వైర్లు కత్తిరింపుకు పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తులపై విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద, తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన కేబుల్ ఆపరేటర్లు అక్కడ నుండి కలెక్టరేట్‌కు చేరుకున్నారు.

ఆందోళన చేస్తున్న కేబుల్ నెట్వర్క్ ఆపరేటర్లు

నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేస్తాం : ఆర్‌డిఓ

ప్రజాశక్తి - పంగులూరు

రైతులు పండించిన నల్లబర్లి పొగాకు మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు చెప్పారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విలేకరులతో గురువారం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నల్లబర్లి పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల దగ్గర ఉన్న పొగాకును కొనుగోలు చేస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు, అధికారులతో కమిటీలు వేసి, ఆ కమిటీల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులను సమన్వయం చేసుకుంటూ కొనుగోలు జరుపుతారని చెప్పారు. తూర్పు కొప్పెరపాడులో అధికారులు, రైతులతో కలిపి కమిటీ వేశామని చెప్పారు. కొప్పెరపాడు గోడౌన్ కూడా పొగాకు చెక్కులతో నిండిపోయిందని చెప్పారు. రేపటి నుండి అద్దంకి మార్కెట్ యార్డుకు మార్చే అవకాశం ఉందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు దూరం పెంచడం వలన ఈపాటికి నష్టాల్లో ఉన్న రైతులపై రవాణా చార్జీలు అదనపు భారంగా మారుతున్నాయని ప్రశ్నించగా, రవాణా ఖర్చులు కూడా రైతులకు ఇచ్చే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు. రైతులకు ఇబ్బంది లేకుండా పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అనంతరం కొండమంజులూరు జాతీయ రహదారి ప్రక్కన ప్రభుత్వ భూమి ఆక్రమణను పరిశీలించారు. ఆక్రమించుకున్న వారికి నోటీసులు ఇవ్వాలని తహశీల్దారు సింగారావును ఆదేశించారు. అక్కడ ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేయమని చెప్పారు. అనంతరం పంగులూరు కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహశీల్దారు సింగారావు, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, ఆర్ఐ శ్వేత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, విఆర్ఒలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

కిట్లు అందజేస్తున్న డిఎంహెచ్ఒ

కుష్ఠు వ్యాధిగ్రస్తులకు సహకారం

ప్రజాశక్తి - బాపట్ల

కుష్టు వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛంద సేవా సంస్థలు తమ వంతు సహకారం అందించటం అభినందనీయమని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. పట్టణంలోని బేతనీ కాలనీలో కుష్టు వ్యాధిగ్రస్తులకు ఎపి స్టేట్ లెప్రా సొసైటీ సౌజన్యంతో సమకూర్చిన సెల్ఫ్ కేర్ కిట్లు ఎంసీఆర్ ఫుట్‌వేర్‌లను లెప్రసి, టీబీ జిల్లా అధికారి మహమ్మద్ సాదిక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల డేటా ప్రిన్సిపల్ మేనేజ్మెంట్ విధానం ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులకు మందులు అందజేయనున్నట్లు తెలిపారు. వ్యాధిగ్రస్తులు శారీరక శుభ్రత పాటించి, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కొంత మేర కుష్టు వ్యాధిని నివారించవచ్చని అన్నారు. డిపిఎంఓలు రత్న మంజలి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - రేపల్లె

దోమల నివారణకు పట్టణంలో మురుగు కాల్వల్లో యాంటీ లార్వ ఆయిల్స్ బాల్స్ స్ప్రే చేయిస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ కె సాంబశివరావు తెలిపారు. పట్టణంలో దోమల నివారణకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షా కాలంలో దోమలు వృద్ధి చెందకుండా పగలు మురుగు కాల్వల్లో తైవాన్ స్ప్రేయర్ల ద్వారా 'ఎబెట్' అనే ఆయిల్ పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి పూట 'ఫాగింగ్' చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు చెత్త, చెదారాలు మురుగు కాల్వల్లో వేయకుండా, మురుగునీరు పారే విధంగా చూడాలని కోరారు. తద్వారా దోమల నిల్వను అరికట్టవచ్చని అన్నారు. కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ ఎ రామచంద్రరావు, 17వ వార్డు కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ, రిటైర్డ్ టీచర్ కొండపల్లి వెంకటేశ్వరరావు, శానిటరి సెక్రటరీలు ఎం సురేంద్ర, వై నాగమల్లేశ్వరావు, ఎ జ్యోత్స్న పాల్గొన్నారు.

పంగులూరులో చెత్తను తీయిస్తున్న ఎంపిడిఒ స్వరూపరాణి

చెత్తను తొలగించాలి

ప్రజాశక్తి - పంగులూరు

గ్రామంలోని వీధుల వెంట ఉన్న చెత్తా, చెదారాలు వెంటనే తొలగించాలని ఎంపిడిఓ కె స్వరూపరాయణి అన్నారు. పంగులూరు పంచాయతీ కార్యాలయం వీధిలోని చెత్తను గ్రీన్ అంబాసిడర్ల ద్వారా గురువారం తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ బి రాంబాబు, వార్డు సభ్యులు తలపనేని రామారావు, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్స్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కార్యదర్శి శంకరరావు

కొల్లూరు : స్థానిక పంచాయతీలో మురుగు కాలువలను పూడికతీసి ప్రక్షాళన చేశారు. పంచాయతీ కార్యదర్శి మారం శంకరరావు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టారు. కొల్లూరు, వేమూరు రోడ్డులోని వివేక జూనియర్ కళాశాల వద్ద రహదారి వెంట చెత్తా, చెదారం, పేరుకుపోయి వర్షపు నీరు మురికి కాలువలోకి బదులు రహదారిపైకి వస్తున్నందున దీనిని జెసిబి ద్వారా తొలగించి మురుగు పారుదలకు చర్యలు చేపట్టారు.

మాట్లాడుతున్న పిసి. కేశవరావు

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన

ప్రజాశక్తి-కనిగిరి

సమ్మెకు నాయకత్వం వహించారని, ఎండింగ్ వేతనాలు అడిగినందుకు కక్ష కట్టి విధులు నుంచి తొలగించిన ఇద్దరు బదిలీ కార్మికులను విధుల్లో తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం గేటు వద్ద గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు పిసి. కేశవరావు మాట్లాడుతూ సమ్మెలో పాల్గొన్నారన్న కారణంగా బదిలీ కార్మికులను విధులకు తీసుకోకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడం దుర్మార్గమన్నారు. పట్టణ జనాభాకు అనుగుణంగా సిబ్బందిని నియమించక పోవడం దారుణమన్నారు. మొత్తం 75 మంది కార్మికులు ఉండగా 20 మంది పైగా విధులలో పాల్గొనకుండా కార్యాలయానికి పరిమితమైనట్లు తెలిపారు. ఫలితంగా పారిశుధ్య పనుల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలిపారు. విధులకు హాజరు కాని పారిశుధ్య కార్మికుల పేరుతో వేతనాలు డ్రా చేసుకుంటూ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. పిఎఫ్, ఇఎస్ఐ, సంక్రాంతి కానుక, దుస్తులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మతుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ విధి నిర్వహణ తీరుపై విచారణ చేపట్టాలని ఉన్నతాధి కారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేంద్ర, చార్లెస్, లక్ష్మయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

80 అడుగులకు సిద్ధమైన వ్యాపారులు

- ట్రంకు రోడ్డు విస్తరణపై నేడు వ్యాపారులతో ఎమ్మెల్యే సమావేశం
- పాతమార్కెట్‌లో దుకాణాల కేటాయింపులపై చర్చించాలని నిర్ణయం

ట్రంకు రోడ్డు ఇదే..

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ట్రంకు రోడ్డును మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 అడుగుల వెడల్పు చేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ గట్టిగా నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా దశలవారీగా ట్రంకురోడ్డు వ్యాపారులతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే ఓ అవగాహనకు వచ్చారు. ఈసారి రోడ్డు విస్తరణ తప్పదనే ఆలోచనకు వ్యాపారులు వచ్చారు. బుధవారం రాత్రి ఎమ్మెల్యేతో భేటీ అయ్యారు. ఎమ్మెల్యే మాస్టర్‌ప్లాన్ ప్రకారం ముందుకుపోతామని స్పష్టం చేశారు. 70 అడుగులు చేయాలని వ్యాపారులు సూచించారు. శుక్రవారం సాయంత్రం మరోసారి దీనిపై వ్యాపారులతో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నేతృత్వంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. నగరపాలక సంస్థ అధికారులు ఈ సమావేశం పెడుతున్నారు. వ్యాపారులు కూడా ఓ అంచనాకు వచ్చారు. ఎమ్మెల్యే గట్టిగా 100 అడుగులు చేయాలని చెప్పడంతో కొంత తగ్గించి మధ్యే మార్గంగా వెళ్లాలని వ్యాపారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం వ్యాపారులు 80 అడుగులు వెడల్పు చేయడానికి సిద్ధమయ్యారు. ఈమేరకు వ్యాపారుల సంఘం గ్రూపుల్లో సభ్యులకు సమాచారం ఇచ్చారు. 80 అడుగులు వెడల్పు చేస్తే దుకాణాలు ఎవరివి ఎంత మేరకు ఉంటాయనేది సమాచారం తీసుకుని సమావేశానికి రావాలని వ్యాపార సంఘం నేతలు సూచించారు. 10 అడుగుల మేరకు ఎన్ని దుకాణాలు ఉంటాయనేదీ తేల్చాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఇరువైపులా ఇరవై ఐదు ఐడుగులకు మార్కింగ్ చేశారు. దీని వల్ల వందకు పైగా దుకాణాలు పూర్తిగా పోతాయి. ఇక సమావేశంలో కొని ్నఅంశాలను చర్చించాలని ప్రతిపాదించారు. పాత మార్కెట్‌లో దుకాణాలు కేటాయిస్తామని ఎమ్మెల్యే చెప్పినందున వాటిని పూర్తిగా కోల్పోయేవారికేనా? లేక 10 అడుగులు లేక అంతకన్నా తక్కువగా ఉన్న దుకాణాల వారికి కూడానా అనేది చర్చించాలని భావిస్తున్నారు. 80 అడుగుల విస్తరణ వల్ల ఎన్ని దుకాణాలు మిగులుతాయో తెలుసుకోవాలని నిర్ణయించారు. విస్తరణను వ్యతిరేకించినా ఆగదని, అందువల్ల వ్యాపారులకు న్యాయం జరిగేలా సమావేశంలో మాట్లాడాలనే ఆలోచనకు వచ్చారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే దామచర్ల ఏర్పాటు చేసే సమావేశానికి ట్రంకు రోడ్డు వ్యాపారులు అందరూ హాజరై తమ దుకాణాల సమస్యలు, పాత మార్కెట్‌లో దుకాణాల కేటాయింపు వంటి విషయాలు చర్చించాలని డిప్యూటి మేయర్ వేమూరి సూర్యనారాయణ కోరారు. శాంతియుతంగా తమ సమస్యలు చెప్పుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విస్తరణ అనివార్యమైనందున వీలైనంత వరకు దుకాణాల నష్టం తగ్గేలా ఉన్న అంశాలు, మార్గాలన్నీ సమావేశంలో ఎమ్మెల్యేతో చర్చిద్దామని సూచించారు.

మడ అడవుల దినోత్సవాన్ని నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

నగర వనాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

మడ అడవుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మడ అడవుల దినోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రాంతాలను కలెక్టర్ గురువారం పరిశీలించారు. సూర్యలంక తీర ప్రాంతం, నగర వనాన్ని పరిశీలించారు. మడ అడవుల దినోత్సవం సందర్భంగా బాపట్ల సూర్యలంకకు ఏపీ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీశాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్నట్లు తెలిపారు. మడ అడవులను వృది చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. మడ అడవులు పెరగడం ద్వారా ప్రకతి విపత్తుల సమయంలో నష్టం జరగకుండా అరికట్ట గలమన్నారు. వాటి ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్ కుమార్, డిపిఒ ప్రభాకర్ డ్వామా పీడీ విజయలక్ష్మి, బాపట్ల ఆర్‌డిఒ గ్లోరియా తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న జేసీ గోపాల కృష్ణ

పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి : జేసీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద నల్లబర్లీ పొగాకు రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించారు. జేసీ చాంబర్ లో జిల్లా స్థాయి పొగాకు కొనుగోలు కమిటీ సభ్యలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లబర్లీ పొగాకు కొనుగోలుపై సమీక్షించారు. పలు అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నల్ల బర్లీ పొగాకు పండించే చిన్న, సన్న కారు రైతులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 10 వరకూ రీ షెడ్యూల్ చేసిందన్నారు. అందుకనుగుణంగా పొగాకు రైతుల నుంచి మార్క్ ఫెడ్ ద్వారా నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేస్తామన్నారు. తొలి విడతలో ఒక రైతు వద్ద నుంచి 2 మెట్రిక్ టన్నులు గాని లేదా 20 క్వింటాళ్ళు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. కొనుగోలు ప్రక్రియ తక్కువ క్వింటాళ్ళు నుంచి ఎక్కువ క్వింటాళ్ల కలిగిన రైతు నుంచి ఆరోహణ క్రమంలో 20 క్వింటాళ్ల కు మించకుండా కొనుగోలు చేస్తామన్నారు. జిల్లాలో 800 మెట్రిక్ టన్నుల పొగాకు కొనుగోలుకు అనుమతివ్వగా, ఇప్పటివరకు జిల్లాలో 5.64 కోట్ల రూపాయల విలువైన 677 మెట్రిక్ టన్నుల పొగాకును 245 మంది రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసామన్నారు. పొగాకులో 20 శాతంకు మించి తేమ శాతం ఉండరాదని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్, మండల వ్యవసాయ శాఖ అధికారుల పై ఉందన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసే పొగాకు నాణ్యతలో ప్రమాణాల బాధ్యత, బయ్యర్లకు, ప్రాజెక్ట్ మేనేజర్లకు అప్పగించినట్లు తెలియజేశారు. గోడౌన్ నిల్వకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు వచ్చేంత వరకూ గోడౌన్ లలో నిల్వ వుంచిన పొగాకు నాణ్యత, పరిమాణం బాధ్యతను గోడౌన్ మేనేజర్‌కు , సొసైటీ ఇన్‌ఛార్జికి అప్పగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ డిఎం హరి కృష్ణ, జిల్లా సహకార శాఖ అధికారి ఇందిరా దేవి, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెటింగ్, లీగల్ మెట్రాలాజి శాఖ అధికారులు మేనేజర్లు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

పేదరికం లేని సమాజాన్ని రూపొందించేందుకు కాంట్రాక్టర్లు కలిసి రావాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. అందుకోసం పి4 పథకంలో మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. రహదారులు - భవనాలు, ఆర్డబ్ల్యుఎస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో పనులు చేపట్టే కాంట్రాక్టర్లతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి4 పథకం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జడ్‌పి సిఇఒ చిరంజీవి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అభివద్ధి పరంగా పైస్థాయిలో ఉన్న 10 శాతం ప్రజలు, కింది స్థాయిలో పేదరికంతో బాధపడుతున్న 20 శాతం కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి ఆయా కుటుంబాలు పేదరికాన్ని అధిగమించేలా చూడడమే పి4 పథకం ఉద్దేశమని తెలిపారు. చేయూత అవసరమైన కుటుంబాలు జిల్లాలో 74 వేలకు పైగా ఉన్నట్లు గుర్తించా మన్నారు. వీటిని బంగారు కుటుం బాలుగా పేర్కొంటున్నట్లు చెప్పారు. ఆయా కుటుం బాలకు వెను ్నదన్నుగా నిలిచే వారిని మార్గ దర్శకులు అని పేర్కొంటున్నట్లు తెలిపారు. మార్గదర్శకులు ఆర్థిక సహాయమే చేయాలన్నది ఈ పథకం ఉద్దేశం కాదని, బంగారు కుటుంబాలు పేదరికాన్ని అధిగమించేలా వివిధ రకాలుగా మార్గదర్శకం చేయాల్సి ఉంటుందన్నారు. అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి లభించాల్సిన సంక్షేమ పథకాల ప్రయోజనం ఆయా కుటుంబాలకు దక్కనప్పుడు ఈ విషయాన్ని అధికారులు దష్టికి తీసుకెళ్లి లబ్ధి కలిగేలా చూడటం వంటి సహాయం చేయ ్వచ్చని చెప్పారు. స్వర్ణాంధ్ర - 2047 కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విజన్ యాక్షన్ ప్లానులో పది సూత్రాలను రూపొందించినట్లు తెలిపారు. పేదరిక నిర్మూలన ఇందులో ఒకటి అని తెలిపారు. పి4 కార్యక్రమం ద్వారా పేదరికం లేని సమాజాన్ని రూపొందించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలు, ఆశయ సాధనకు అనుగుణంగా సహాయం చేసే శక్తి ఉన్న వారందరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్‌పి సిఇఒ బి. చిరంజీవి, సిపిఒ స్వరూప రాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. రవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ బాల శంకరరావు, ఇరిగేషన్ ఎస్ఇ వరలక్ష్మి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ రవి నాయక్ పాల్గొన్నారు.